# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-09-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి.**
2. **రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో తెలిపారు.**
3. **రైతులకు సరిపడా ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు.**
4. **టిడ్కో గృహ సముదాయాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు.**

=========================

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమైయ్యాయి. ఈ ఉదయం 9 గంటలకు శాసనసభ , 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభమైయ్యాయి. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధామిచ్చారు. అనంతరం శాసనసభకు విరామం ప్రకటించారు. శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ బీఏసీ సమావేశమైంది. ఈ సమావేశంలో సభను ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై చర్చిస్తోంది.

-------------------------

రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా శాసనసభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం సహా పలు నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తోందని, తోటపల్లి, వంశధార వంటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 30 సెకన్లు

-------------------------

రైతులకు సరిపడా ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో యూరియా కొరత, భూసార పరీక్షలు, ఈ క్రాప్ నమోదు వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ,

వాయిస్ 24 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో ప్రతి నెలా 1 వ తేదీన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా యాభై ఏళ్లకు పింఛన్ పథకంపై శాసన మండలి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రంలో 50 నుంచి 59 మధ్య వయసు గల 11 లక్షల 98 వేల 501 మంది పింఛన్ పొందుతున్నారని తెలిపారు. పేదలకు ఇచ్చే పింఛన్లను 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని మంత్రి వివరించారు.

---------------------------

టిడ్కో గృహ సముదాయాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా టిడ్కో ఇళ్ల నిర్మాణంపై శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కాంట్రాక్టర్ల బకాయి బిల్లులను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వాయిస్ 31 సెకన్లు

---------------------------

బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లతో ఏర్పాటైన మంత్రుల బృందం నిన్న అధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఫెస్టివల్ నిర్వహణ ద్వారా సూర్యలంక బీచ్‌కు ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా గుర్తింపు వచ్చేలా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. సందర్శకులకు ఆహ్లాదం కలిగించేలా క్రీడా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. “సేవా పర్వ్” పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. కేంద్రప్రభుత్వం దేశ వ్యవసాయ రంగాన్ని స్వయం సమృద్ధిగా, ఆత్మనిర్భర్‌గా ఎలా మార్చిందో ఇప్పుడు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ (01 : 25)

---------------------------

వస్తు సేవల పన్ను – జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మార్పులను పలువురు స్వాగతిస్తున్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పార్వతీపురంమన్యం జిల్లాకు చెందిన